
నేటి దినపత్రిక
సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 04 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

## వరద బాధితుల సహాయార్థం వేమిరెడ్డి దంపతుల విరాళం

- వరద బాధితులను రూ.కోటి విరాళం అందజేత
- సీఎం చంద్రబాబుకు చెక్కు అందించిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు భారీ విరాళం అందించారు. వరదలతో తీవ్రంగా నష్టపోయిన వారికి సహాయ సహకారాలు అందించేందుకు, వారిని ఆదుకునేందుకు రూ.కోట విరాళం అందించారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలో -మిగతా 2లో

## కందుకూరు సబ్‌కలెక్టర్‌గా తిరుమని శ్రీపూజ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కందుకూరు సబ్ కలెక్టర్‌గా నూతనంగా నియమింపబడిన తిరుమని శ్రీపూజ మంగళవారం నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో కమిషనర్ సూర్యతేజను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు కమిషనర్‌కు పూలమొక్క అందజేశారు.

## గణేష్ నిమజ్జనంకు పటిష్ట చర్యలు

**ట్రాఫిక్‌కు అంతరాయం తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాం : ఎస్పీ కృష్ణకాంత్**



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పండుగ నేపథ్యంలో నిమజ్జనంకు భద్రతాపరంగా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. మంగళవారం ఆయన ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గణేష్ ఘాట్ నిమజ్జన ప్రదేశం ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. గత సంవత్సరం నిమజ్జనం జరిగిన సమయంలో పరిస్థితులు, లోటుపాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనం ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేందుకు ఉత్సవ కమిటీల నిర్వాహకులు, -మిగతా 2లో

## ట్రైబల్ వెల్ఫేర్ సబ్‌ప్లాన్‌ను

# పక్కాగా అమలు చేయాలి

**ఎస్టీల ఆర్థిక పరిపుష్టికి ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ ఆనంద్**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 2024-2025 ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేసేందుకు ఆయా శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ట్రైబల్ వెల్ఫేర్ సబ్‌ప్లాన్ అమలుకు శాఖలవారీగా పొందుపరచాల్సిన నివేదికపై కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్టీల పరిపుష్టి కోసం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆయా శాఖల్లో కేటా యింపులు చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఎస్టీలకు ప్రయోజనా లు సమకూర్చడం, ఎస్టీల హెబిటేషన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ ఎస్టీల ఆర్థిక బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, ఇళ్ల నిర్మాణాలు, తాగునీరు, విద్య, ఉపాధి కల్పన మొదల్కెన అంశాలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రధానంగా డ్వామా, డీఆర్‌డీఏ, ఆర్‌డబ్ల్యుఎస్, పీఆర్, ఆర్‌అండ్‌బి, పశు సంవర్ధక, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, ఐసీడీఎస్ శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల్లో ఎస్టీలకు అధికంగా ప్రయోజనం కల్పించేలా సబ్‌ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. ఆయాశాఖల్లో కేటా యింపులతో పాటు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా మంజూరు చేసిన కేటాయింపులతో ఎస్టీల ఆర్థిక స్వావలంభనకు కృషి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మూడు రోజుల్లో ట్రైబల్ వెల్ఫేర్ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన కేటాయింపుల నివేదికను తయారు చేసి ఐటీడీఏ అధికారులకు అందించాలని అధికారులను ఆదేశిం చారు. సమావేశంలో ఐటీడీఏ పీఓ పరిమళ, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డీఆర్‌డీఏ, డ్వామా, ఐసీడీఎస్, హౌసింగ్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు సాంబశివారెడ్డి, శ్రీనివాసులు, దయాకర్, రవీంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖాధికారి సుబ్బారెడ్డి, డీఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, ఆర్‌అండ్‌బి, విద్యుత్ శాఖల ఎస్ఈలు గంగాధర్, విజయన్, సీపీవో రాజు, డీఈవో రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ జగన్‌ను కలిసిన పర్వతరెడ్డి



**నెల్లూరు వైద్యం, మేజర్‌న్యూస్ :** తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో వైసీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పార్టీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడితే ఉపేక్షించం

**మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పోలీస్ స్టేషన్ వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్, రెవెన్యూ కార్యాలయాలు రెండు టీడీపీ కార్యాలయలుగా మారి పోయాయన్నారు. రైతులకు సంబంధించిన భూముల విషయంలో జోక్యం చేసుకోవడం పోలీసులు వెళ్లి రైతుల భూములను ఇతరులకు అప్పజెప్పే ప్రయత్నం చేయడం వంటి దౌర్జన్యకరమైన పరిస్థితులు చూస్తున్నామన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నేత వల్లూరు గోపాల్‌రెడ్డి ఇంట్లో ప్రోబ్‌జరి డాక్యుమెంట్లు ఉన్నాయని తహసీల్దార్ సెర్చ్ వారెంట్‌తో పొదలకూరు పోలీసులు గోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి దౌర్జన్యంగా ఇళ్లల్లో సోదాలు చేయడం ఎంత వరకు సమంజసం -మిగతా 2లో

### వరద బాధితులను ఆదుకునేందుకు

## ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కండి

**నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ**




నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : భారీ వర్షాలకు వరద ముంపుకు గురైన విజయవాడ బాధితులను ఆదుకోవడంలో నెల్లూరు ప్రజలు భాగస్వామ్యులు కావాలని, మౌలిక సదుపాయాలను కల్పించడంలో తమ సౌహార్ద్రతను చూపాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. విజయవాడ వరద బాధితుల సహాయార్థం 55 వేల అల్పాహార ప్యాకెట్లను -మిగతా 2లో

# వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి


### జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీఫున్నీసా

**జలదంకి, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మండలంలోని 17 పంచాయతీలలో ఎదుటి వారికి ఇబ్బందులు కలుగకుండా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీఫున్నీసా మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లతీఫున్నీసా మాట్లాడుతూ.. పెద్ద శబ్ధాలతో లౌడ్ స్పీకర్లను వినియోగించకూడదన్నారు. గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలకు వినాయక ఉత్సవ కమిటీ వారు ముందుగానే పోలీసు అనుమతి తీసుకోవాలని కోరారు. హెచ్‌టీటీపీఎస్ గణేష్ ఉత్సవ్ నెట్‌కు హాయ్ అని టైప్ చేసిన తరువాత ఒక లింక్ వస్తుందని, ఆ లింక్‌పై క్లిక్ చేస్తే ఓటీపీ వస్తుందన్నారు. ఆ తరువాత అప్లికేషన్ కోసం గూగుల్ ఫారమ్ ఓపెన్ చేసి అందులో ఉన్న కాలమ్స్ పూర్తిచేసి సబ్‌మిట్ చేయాలన్నారు. అనంతరం పోలీసులు విచారణ జరిపి సింగిల్ విండో పద్ధతి ద్వారా పర్మిషన్ మంజూరవుతుందన్నారు. డౌన్లోడు చేసుకున్న నో అబ్జక్షన్ సర్టిఫికేటు (ఎన్ఓసి) పాటించాల్సిన నిబంధనలతో కూడిన క్యూఆర్ కోడ్‌ను లేమినేషను చేసి, ఉత్సవ మండపంలో తనిఖీలు చేపట్టేందుకు వచ్చే అధికారులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. మండల వ్యాప్తంగా ఎవరైనా చట్టాలను ఉల్లంఘిస్తే



కఠిన చర్యలు తప్పవని తెలిపారు. నిర్వాహకులు రోడ్డుకు అంతరాయం లేకుండా విగ్రహాలను ఏర్పాటు చేసు కోవాలన్నారు. శబ్ద కాలుష్యం ఉపయోగించకూడదని ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ మాత్రమే లౌడ్ స్పీకర్లను వినియోగించుకోవాలన్నారు. రాత్రి వేళ మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. నిమజ్జనానికి సంబం ధించిన రూటు మ్యాప్‌ను ముందే తెలియజేయాలన్నారు. ఊరేగింపుల్లో బాణసంచా ఉపయోగించరాదని, డీజే శబ్దాలు, ఆశ్లీల డాన్సులు నిరోధించాలన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించకూడదన్నారు. పోలీస్ శాఖ సూచనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసే మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం ఐదు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులతో కమిటీగా ఏర్పడి వారి పూర్తి వివరాలను పోలీస్ స్టేషనుకు అందజేయాలన్నారు. పబ్లిక్, ప్రైవేట్ స్థలాల్లో వేడుకలు చేసుకునే వారు తప్పనిసరిగా ఆయా విభాగపు అధికారులు, సంస్థల యజమానుల అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక ప్రతిమల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, మార్గం, నిమజ్జనానికి వినియోగించే వాహనం వివరాలను విధిగా తెలియజేయాలన్నారు. నిమజ్జనానికి మంచి కండీషన్‌లో ఉండే వాహనం, అనుభవం కలిగిన డ్రైవరును ఉపయోగించాలన్నారు. ఆయా విగ్రహ మండపాల వద్ద నిరంతరం కాపలా, తాత్కాలిక సీసీ కెమెరాలు వంటివి కమిటీలు సొంతంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాలు, విగ్రహాలు రోడ్డుపై ఉండరాదని, బ్యానర్లు, ఫ్లెక్సీలతో ట్రాఫిక్ రాకపోకలకు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఊరేగింపు సమయంలో పోలీస్ అనుమతి లేకుండా వేషధారణలు, డీజే వంటివి నిషేధమన్నారు. అనుచిత, అసభ్య ప్రదర్శనలు లేకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులే బాధ్యత వహించాలన్నారు.

# అసభ్యకరంగా మాట్లాడటం తగదు : వెంకయ్యస్వామి దేవస్థానం సభ్యులు





**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** గొలగమూడి వెంకయ్యస్వామి దేవస్థానంపై అసభ్యకరంగా కొందరు వ్యక్తులు మాట్లాడటం సరికాదని గొలగమూడి వెంకయ్యస్వామి గుడి సభ్యులు, సేవకులు పేర్కొన్నారు. మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 42 ఏళ్లుగా స్వామివారు చాటుకుపోయిన తరువాత ఆరాధనలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల ఆరాధన జరిగే సమయంలో ఓ వ్యక్తి వచ్చి తాను స్వామి బంధువునంటూ.. ఇంకో వ్యక్తి వచ్చి తాను స్వామి అన్న కొడుకునని, తానిక్కడే టెంకాయ కొట్టాలన్నాడన్నారు. ఈ ఆనవాయితీ 42 సంవత్సరాలుగా లేదని, ఆరాధన సమయంలో టెంకాయలను లోపల గర్భగుడిలో కొట్టే ఆనవాయితీ లేదని చెప్పామన్నారు. గుడి లోపల టెంకాయ కొట్టలేదని, ఆ వ్యక్తితోపాటు వారి కుటుంబ సభ్యులు మొత్తం అసభ్యకరంగా దేవస్థానం ఈవో మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడారన్నారు. దీన్ని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు ఇంకెప్పుడూ ఎవరూ చేయకూడదన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని వారు కోరారు.

# వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కండి

*(మొదటి పేజీ తరువాయి)*

నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి ప్రత్యేక వాహనాల్లో మంగళవారం తెల్లవార జామున తరలించారు. విజయవాడ బయలుదేరిన 9 వాహనాలకు కమిషనర్ జెండా ఊపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో భాగంగా భోజన ప్యాకెట్లను సిద్ధం చేసి తరలిస్తున్నామని తెలిపారు. సహాయక చర్యలను చేపట్టేందుకు గత రాత్రి అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన యాక్షన్ ప్లాన్ అమలు చేశామని తెలిపారు. హొటల్స్ అసోషియేషన్లు, కేటరింగ్ బృందాలు సహకారంతో లక్ష మందికి మధ్యాహ్నం భోజనం, మరో లక్ష మందికి రాత్రి భోజనాలను సిద్ధం చేసి తరలించనున్నామని కమిషనర్ వెల్లడించారు. వరద బాధితుల సహాయార్థం నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నామని, సర్వం కోల్పోయిన వారిని ఆదుకునేందుకు దుస్తులు, ఇతర సామగ్రి అందించి తోడ్పడాలని కమిషనర్ సూచించారు. విపత్తు నష్ట నివారణ చర్యలలో భాగంగా ప్రభుత్వ కార్యాచరణతోపాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఆవశ్యకమని, స్వచ్ఛంద సంస్థలు, వస్త్రాల అసోసియేషన్లు, వ్యాపార సంస్థలు, ఇతర విభాగాల దాతలు స్పందించి తమ ఉదారతను చాటుకోవాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ ఎస్ఈ సంపత్ కుమార్, ఈఈ సంజయ్, చంద్రయ్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీకుమారి, మేనేజర్ ఇనాయతుల్లా, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రాజేశ్వరి, ఆర్ఐలు, శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనంనకు పటిష్ట చర్యలు



*(మొదటి పేజీ తరువాయి)*

శాంతి కమిటీలు సంయుక్తంగా పోలీసు నియమనిబంధనలు తప్పక పాటించాలని, నిర్దేశిత ప్రదేశాలు, సమయాల్లోనే నిమజ్జనాలు పూర్తి చేయాలన్నారు. ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్ డైవర్షన్‌పై సమీక్షించి వెల్లడిస్తామన్నారు. వినాయక ప్రతిమల ఊరేగింపు మొదలు, నిమజ్జనం పూర్తీ అయ్యే వరకు అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో నగర డీఎస్పీ శ్రీనివాసులురెడ్డి, చిన్నబజార్ కోటేశ్వరరావు, నార్త్, సౌత్ ట్రాఫిక్ రామకృష్ణ, వెంకటరెడ్డి, కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం వేమిరెడ్డి దంపతుల విరాళం

*(మొదటి పేజీ తరువాయి)*

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి కోటి రూపాయల చెక్కును అందించారు. ఇటీవల వచ్చిన వరదలతో విజయవాడ తీవ్రంగా నష్టపోయింది. వేలాది మంది ప్రజలు తిండి, నీరు లేక అల్లాడిపోయారు. ఇప్పటికీ పలు కాలనీలు జల దిగ్బంధంలో ఉండిపోయాయి. సీఎం చంద్రబాబు ఇప్పటికే దగ్గరుండి సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. అన్నార్తులు ఆకలితో అలమటిస్తున్నారు. ఈ నేపథ్యంలో వరదలతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డ ప్రజల సహాయార్థం, వారి బాగోగుల కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి దంపతులు కోటి రూపాయలను విరాళంగా అందించి మానవత్వం చాటుకున్నారు. విపత్తు నుంచి ప్రజలు త్వరగా బయటపడాలని ఆయన ఆకాంక్షించారు. రూ.కోటి అందించిన వేమిరెడ్డి దంపతులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడితే ఉపేక్షించం

*(మొదటి పేజీ తరువాయి)*

అన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా గోపాల్ రెడ్డి ఇంట్లో సోదాలు చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. సెర్చ్ వారెంట్ జారీ చేసే అధికారం కలెక్టర్, ఆర్డీఓ, ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్‌కి మాత్రమే ఉంటుందని పొదలకూరు తహసీల్దార్ మల్లి సారంగిపాని మాత్రం.. లేని అధికారాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా, ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనే విధంగా ఉన్నారని, పద్ధతి మార్చుకోకుంటే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. అధికారులకు చిత్తశుద్ధి ఉంటే దళితుడైన పెంచలయ్యను ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మూడు లక్షలు డిమాండ్ చేశారని, నెల్లూరు జిల్లాలో పని చేసే కలెక్టర్, ఎస్పీ నిజాయితీ పరులైతే సోమిరెడ్డి ఇంటిపై దాడి చేయించి ఎవరెవరి దగ్గర ఎంత వసూలు చేశారో.. లెక్క పక్కగా చూస్తే సోమిరెడ్డి అవినీతి బయట పడుతోందన్నారు. అవినీతిపరుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లాంటి వ్యక్తులను వదిలేసి వైసీపీ నాయకులను లక్ష్యం చేసుకొని దాడులు చేయడం సిగ్గుచేటన్నారు.

## ప్రభుత్వం జీతాలు పెంపుపై హర్షం వ్యక్తం చేసిన అర్చకులు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం పాతూరు శివాలయంలో మంగళవారం కావలి డివిజన్ ఆదిశైవ బ్రాహ్మణ అర్చకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వం డీడీఎన్ అర్చకుల జీతాలను రూ.5 వేల నుండి రూ.10 వేలకు పెంచడం.. అలాగే ఎండోమెంట్ దేవాలయాల అర్చకులకు వేతనం రూ.10 వేల నుంచి 15 వేల వరకు పెంపుదల చేసిన సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆదిశైవ బ్రాహ్మణ అర్చక సంఘం అధ్యక్షులు కొండకావూరు శేషగిరిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్లూరు ఫణికుమార్ శర్మ, కోశాధికారి ముదివర్తి రవికాంత్ శర్మ, నాయకులు నూతలపాటి సుబ్బయ్య శాస్త్రి, శశిధర్గురుకుల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శివకుమార్ శర్మ, హరిహరనాథశర్మ, కావలి డివిజన్ ఆదిశైవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఎంసీ చైర్మన్‌లు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ బడి భోజనాన్ని ప్రతి సోమ, గురువారాల్లో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు తప్పనిసరిగా పరిశీలించి యాప్ నందు అప్లోడ్ చేయాలని ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఎంఈవో-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అలాగే ఎడ్యుకేషన్, వెల్ఫేర్ అసిస్టెంట్లు తమ సచివాలయ పరిధిలోని అన్ని పాఠశాలలనందు మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్ల నిర్వహణ పరిశీలించి యాప్లో ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. విద్యార్థతతో సంబంధం లేకుండా యువతీ, యువకులు తమ వయసు లను బట్టి 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు రాయవచ్చని, ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకొనేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# తాటిచెట్లు ఉన్న దగ్గర పిడుగులు పడే అవకాశం ఉంది



**సంగం, మేజర్‌న్యూస్ :** సంగం మండలంలోని దువ్వూరు గ్రామంలో మిట్టపాలెం వద్ద పొడవైన తాడిచెట్టు వలన వృద్ధులకు పిల్లలకు ఇళ్లకు ప్రాణ హామీ పొంచి ఉందని స్థానిక సచివాలయం కార్యదర్శి రమేష్‌కి స్థానికులైన మద్దెల హనుమంతరావు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం అర్జీ స్వీకరించిన కార్యదర్శి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఫిర్యాదు దారుడుకు తెలిపారు. ఫిర్యాదు దారుడు మాట్లాడుతూ.. రెండు రోజుల లోపల సమస్య పరిష్కరించలేక పోతే పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. అలాగే దారి పొడవునా ఉన్న పొడవైన తాడిచెట్ల వలన దారిన పోయే వృద్ధులకు, స్కూలుకు పోయే పిల్లలకు, చుట్టుపక్కల కుటుంబాలకు ప్రాణహాని పొంచి ఉందని తెలిపారు. పొడవైన తాటి చెట్ల వలన పిడుగులు పడే ప్రమాదం కూడా ఉందని వారు తెలిపారు. కరెంటు పోల్స్ కూడా పొడవైన తాడిచెట్లకు దగ్గరగా ఉన్నందువలన ప్రమాదం పొంచి ఉంది. ఈ విషయంపై స్థానికులు అధికారులదృష్టికి ఫిర్యాదు చేశారు. రెండు రోజుల్లో పరిష్కారం మార్గం చూడకపోతే మండల, జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు తెలిపారు.

# పలువురు ఏఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో వివిధ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐలుగా పనిచేయుచున్న ఐదుగురుకి ఎస్ఐలుగా పదోన్నతి పొందారు. ఎన్నో సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తూ, విధి నిర్వహణలో ప్రజలతో సత్సంబంధాలు పెంచుకొని స్టేషన్ కి వచ్చిన వారితో మానవత్వం కలిగి మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు మరియు విధి నిర్వహణలో, తమ బాధ్యతను నిర్వర్తించి ఉన్నత అధికారుల ప్రశంసలు పొందిన వ్యక్తులు. కావలి రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేయుచున్న జానకిరామ్ రెడ్డి అలాగే కావలి డిఎస్పీ ఆఫీస్‌లో పనిచేయుచున్న మనోహర్ రెడ్డి గౌస్ బాషా తిరుమలరెడ్డి శ్రీనివాసరావు అలాగే కలిగిరిలో సర్కిల్ ఆఫీస్ పనిచేయుచున్న శ్రీనివాసులకి పదోన్నతి లభించింది. వీరు ప్రస్తుతం పోస్టింగ్లకు ఎదురుచూస్తూ విఆర్లో ఉన్నారు. త్వరలో వీళ్ళకి ఆయా పోలీస్ స్టేషన్లో పోస్టింగ్ ఇవ్వనున్నట్లు సమాచారం.



# ముసురుతో తగ్గిన ధాన్యపు ధరలు



**ఆందోళనలో అన్నదాతలు**

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** గత నాలుగు రోజులుగా వాతావరణ పరిస్థితులు కారణంగా వరి పైరు కోస్తున్న రైతాంగానికి ధాన్యపు రేట్లు తగ్గిపోవడంతో గిట్టుబాటు ధర లేక తోటపల్లి గూడూరు మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి కోతల ప్రారంభంలో రూ.21,500 ఉండగా ప్రస్తుతం రూ.17వేలు కొన్నిచోట్ల తగ్గించి రూ.16 వేలకు దళారులు కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తుంది. మండలంలో దాదాపు 3 వేలఎకరాలకు పైగా రైతులు వరిసాగు చేస్తున్నారు. వాయుగుండం ప్రభావం ఉంటుందన్న వాతావరణ హెచ్చరికలతో వరి కోత కోస్తున్న రైతులు ధాన్యపు ధరలు ఇంకా తగ్గిపోతాయి అన్న అనుమానాన్ని వారు వ్యక్తపరుస్తున్నారు. మొత్తం మీద వరి కోత లు కోస్తున్న రైతాంగానికి వాతావరణ పరిస్థితులు దినదిన గండంగా మారాయి ప్రభుత్వ అధికారులు కలగజేసుకుని గిట్టుబాటు ధర దక్కేల రైతుల కోరుతున్నారు.

# భూ కుంభకోణాలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ..

**టీడీపీ మండలాధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు**




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు పట్టణంలో టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న కాకాణి పొదలకూరు మండలంలో తహసీల్దార్ స్వాతి, వీరి వసంత రావులను దగ్గర పెట్టుకొని భూ కుంభకోణంకు పాల్పడిన సంగతి రాష్ట్రమంతా తెలుసన్నారు. మొదటి నుంచి మీరు చేస్తున్న తప్పులను టీడీపీ తరుపున మేము ఎండగడుతూ వచమన్నారు. అయితే ఈరోజు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పోలీస్ స్టేషన్ ముందు కొత్త డ్రామాకు తెరలేపరన్నారు. కాకాణి మంత్రిగా ఉన్న సమయంలో కోట్ల విలువైన స్థలాలు ఉన్న మరుపూరు మీద కన్ను వేసి మీ బంధువులు ద్వారా అప్పటి తహసీల్దార్ వీరి వసంతారవు చేత 60 దొంగ పట్టాలు చేపించుకున్నారన్నారు.

# జనం మరవని జననేత వైయస్సార్

**నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గోగుల బాల అంకయ్య**



**సంగం, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ 15వ వర్ధంతి పూర్తి అయిన ఈ సందర్భంగా నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ బాల అంకయ్య మాట్లాడుతూ.. స్వర్గీయ వైయస్సార్ భౌతికంగా దూరమైనప్పటికీ తెలుగు రాష్టాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అందించి పేదవారికి అండగా నిలిచారని, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ వంటి పథకాలతో ప్రజలకు ఏంటో దగ్గరయ్యారని, వైయస్ హయాంలో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. వైయస్సార్‌ని ప్రజలు ఎప్పటికీ మరువురని బాల అంకయ్య తెలిపారు.

# వృద్ధునికి పింఛన్ అందజేసిన వెల్ఫేర్ అసిస్టెంట్



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్ము పంపిణీలో పలువురు సచివాలయ సిబ్బంది తమ సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు. ప్రతినెల ఒకటవ తేదీ నాడు లబ్ధిదారుల ఇళ్లకు పెళ్లి పింఛను పంపిణీ చేస్తున్నారు. అయితే కొందరు లబ్ధిదారులు అనారోగ్య కారణాల వల్ల ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకుంటున్న వారికి సైతం సుదూర ప్రాంతాలకు వెళ్లి కూడా పింఛను సొమ్ము అందించి సామాజిక సేవను చాటుకుంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇందులో భాగంగానే మండల కేంద్రమైన జలదంకిలో గ్రామ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మందా సుధాకర్ రెడ్డి నెల్లూరులోని ఓ ప్రవేట్ హాస్పిటల్‌కి వెళ్లి అక్కడ హార్ట్ పేషెంట్‌గా చికిత్స పొందుతున్న లబ్ధిదారుడు మేకల నాగేశ్వరరావుకి పింఛన్ సొమ్మును అందించారు. వృద్యాప్య పింఛన్ సొమ్ము 4వేల రూపాయలను లబ్ధిదారునికి అందజేయడంతో పడకపై చికిత్స పొందుతున్న నాగేశ్వరరావు కళ్ళల్లో ఆనంద భాష్పాలు రాలాయి. మిగిలిన సిబ్బంది కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

# ఏఎస్ఐకి ఘన సన్మానం



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఏ.శ్రీనివాసులు ఎస్ఐగా పదోన్నతి పొందడంతో మంగళవారం స్థానిక పోలీస్టేషన్లో నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు సందిరెడ్డి రామారావు, టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించి మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తులసీరామ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సప్లై ఛానల్‌ను పరిశీలించిన నాయకులు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు చెరువు సప్లై కెనాల్‌ను రైతులతో కలిసి గొల్లపల్లి వద్ద మంగళవారం పరిశీలించారు. గొల్లపల్లి వద్ద నుంచి బొగ్గేరు వాగు నుండి ప్రత్యేకంగా 10 మీటర్ల వెడల్పుతో 7.2 కిలోమీటర్ల దూరం గల సప్లై కెనాల్ ను ఏర్పాటు చేసి ఉన్నారు. సహజ సిద్ధమైన బొగ్గేరు వాగు నుండి ఈ ఏర్పాటు చెరువును నిర్మించిన రాయల కాలం నాడే ఏర్పాటు చేశారు. ఆత్మకూరు చెరువు పూర్తిగా ఎండిపోయి ఉంది. నిర్వహణ పూర్తిగా వదిలివేసిన పరిస్థితులు మనం గమనించవచ్చునని వారు పేర్కొన్నారు. ఆత్మకూరు చెరువు పొరుదల కాలువలకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి 22 లక్షల రూపాయలు వెచ్చించి పూడికతీత పనులను చేస్తున్నారు. గతంలో ఆత్మకూరు చెరువు తూముల మరమ్మత్తులను చేసి ఉన్నారు. అయితే ఆత్మకూరు చెరువుకు నీరు అందించే ఈ ఏటి కాలువ మరమ్మత్తులు చేయలేదు సుమారు పది అడుగుల ఎత్తున జమ్ము పెరిగి ఉంది బొగ్గేరు సాగినప్పటికీ ఈ ఏటి కాలువ నుండి ఆత్మకూరు చెరువుకు నీరు రావడం కష్టమే. గొల్లపల్లి రైతులు అందించిన సమాచారం మేరకు కొద్దిపాటి నీరు వస్తే ముందుకు సాగక వెనుకకు బొగేరులోకే



చేరుతుందని తెలిపారు. మూడు సంవత్సరముల క్రితం ఈ ఏటి కాలువకు మరమ్మత్తులు చేశారు. వర్షాలు కురవకపోతే ఆత్మకూరు చెరువుకు సోమ శిల జలాలు అవసరమవుతాయి. కొద్దిగా వచ్చే సోమశిల జలాలు ఈ ఏటి కాలువ ద్వారా ఆత్మ కూరు చెరువుకు చేరడం కష్టంతో కూడుకున్న పనే. పొరుదల కాలువలకు నిధులను తెప్పించి పూడికతీత పనులు చేయించిన మంత్రివర్యులు ఏటి కాలువలో ఉన్న జమ్ము గడ్డి తొలగించకపోతే పొరుదల కాలువలకు సాగునీరు అందదు. ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారిని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం సంప్రదించగా అంచనాలు తయారు చేసి మంజూరుకు పంపి ఉన్నామని తెలిపారు మంత్రి ఆత్మకూరు చెరువు ఆయకట్టు క్రింద ఉన్న 6వేల ఎకరాల వ్యవసాయానికి ఏటి కాలువ మరమ్మత్తులు తప్పనిసరి కనుక గౌరవ మంత్రివర్యులు జోక్యం చేసుకొని ఆత్మకూరు చెరువు సప్లై కెనాల్ మరమ్మత్తుల కొరకు నిధులను కేటాయించగలరని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల శాఖ కోరుతుం దన్నారు. ఆత్మకూరు సప్లై కెనాల్ పరిశీలనకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండల అధ్యక్షుడు పాపిశెట్టి కృష్ణమోహన్, నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ ప్రసాద్, రైతులు జయరామయ్య, ప్రసాద్, రమణయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ శ్రీనాథ్ తెలిపారు. ఏఎస్ఐ శ్రీనాథ్ తెలిపిన వివరాలు ప్రకారం. వరికుంటపాడు మండలం గణేశ్వర పురం శివారులో పిల్ల పేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమాచారం అందడంతో పిల్ల పేరు వాగులోకి వెళ్లి మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు పట్టుకున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ శ్రీనాథ్ తెలిపారు. మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణమోహన్, లోకసాని ప్రసాద్, సూర్య ప్రతాప్, సుధాకర్ పాల్గొన్నారు.

## పాఠశాలలో స్వీట్లు పంపిణీ కార్యక్రమం



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని జనసేన మండల అధ్యక్షులు రసూల్ పఠాన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు పాఠశాలలకు విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు రసూల్ పఠాన్ మాట్లాడుతూ.. మండల కేంద్రమైన వరికుంటపాడు, కాకొల్లువారిపల్లి, హుస్సేన్ నగర్, వేంపాడు, తిమ్మారెడ్డిపల్లి, విరువూరు, కొండయ్యపాలెం, ధర్మవరం, పెద్దిరెడ్డిపల్లి, జడదేవి, మంగాపురం, కనియంపాడు, రామదేవులపాడు గ్రామాలలోని పాఠశాలలో విద్యార్థుల కు జనసేన నాయకులు దగ్గుపాటి రవి, మహేష్ మోడీ, మణికంఠ, కిశోర్, జొన్నలగడ్డ మని, నుతలపాటి వెంగళరాయుడు, మేడిద వెంకట్, రానా, బత్తుల ప్రవీణ్, శివరాం, నరేష్, నితీష్, మాధవ్, నిఖిల్, మాల్యాద్రి, నరేష్, మధులు స్వీట్లు పంపిణీ చేశారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను అర్థం చేసుకోండి



**బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి**

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణ కార్మిక సంఘం (బీజేపీ అనుబంధం) జిల్లా కన్వీనర్ పేదూరు పెంచలయ్య జిల్లా కో కన్వీనర్ గడ్డమడుగు రమేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌ని కలిసి నెల్లూరు జిల్లాలో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. ఇసుక కొరత వల్ల, అధిక రేటు వల్ల, భవన నిర్మాణాలు చేసే యజమానులు తమ పనులను ఆపినందువల్ల కార్మికులకు పనులు లేనందున కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నెల్లూరు నగరానికి దూర ప్రాంతమైన మర్రిపాడు నుంచి కాకుండా నెల్లూరు నగరానికి దగ్గర్లో ఉన్నటు వంటి ఇసుక రీచ్‌ల ద్వారా ఇసుకను సరఫరా చేస్తే రేటు తగ్గడమే కాకుండా భవన నిర్మాణ యజమానులకు అందుబాటులో ఉంటుంది. కాబట్టి వెంటనే నెల్లూరు నగరానికి దగ్గరలో ఉన్నటువంటి ఇసుక రీచ్‌లను అందుబాటులో వచ్చే విధంగా త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తామిచ్చిన వినతి పత్రంలో అన్ని అంశాలను పొందుపరిచినట్లు ఆయన తెలిపారు లేకుంటే వర్షాకాలం రోజుల్లో వచ్చే వర్షాల పెన్నా నదిలో ఇసుక తరలించలేని పరిస్థితి వస్తుంది. దీనివల్ల కార్మికులకు అప్పుడు కూడా పనులు లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఏర్పడతాయి జిల్లాలో దాదాపుగా మూడు లక్షలు పైగా భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల భవన నిర్మాణ కార్మి కుల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే నెల్లూరు నగ రానికి అందుబాటులో ఉన్న రీచ్‌ల ద్వారా ఇసుక సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చామన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయం నుండి
# విజయవాడకు బయలుదేరిన మూడు టీంలు

**కావలి, మేజర్‌న్యూస్ :** విజయవాడలో భారీ వర్షాలకు సంభవించిన వరదల కారణంగా కావలి మండల పరిషత్ కార్యాలయం నుండి వరద ప్రభావిత ప్రాంతాలకు శానిటరీ వర్కర్లను, సిబ్బందిని అక్కడ పని చేయడానికి మూడు టీంలు మంగళవారం పంపిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్.శ్రీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తుఫాను కారణంగా విజయవాడలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మంగళవారం కావలి రూరల్ మండలం నుండి మూడు టీంలను వరద ప్రభావిత ప్రాంతాలలో పనిచేయడానికి శానిటరీ వర్కర్స్, ఎలక్ట్రికల్ వర్కర్స్‌ను సిబ్బందిని పంపిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా అవసరమైతే మరో రెండు మూడు టీములు సిద్ధంగా ఉన్నాయని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారిని కూడా పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈఓపిఆర్డి ఎస్కే అబ్దుల్ సమద్, రుద్రకోట, రాజువారి చింతలపాలెం, లక్ష్మీపురం, పంచాయితీ కార్యదర్శులు మస్తాన్, సుమన్, ప్రసాద్ తుమ్మలపెంట-2 సచివాలయం కార్యదర్శి సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



## వరద సహాయక చర్యల్లో సంగం తహసిల్దార్



**సంగం, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురవడంతో విజయవాడలో వరదలు బీభత్సం సృష్టించాయి. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా సంగం రెవెన్యూ యంత్రాంగం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిం చారు. వరద బాధితుల సహాయార్థం గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి వరద ప్రభావిత ప్రాంతాలకు నిత్యవసర సరు కులను పంపిణీ చేశారు. కార్యక్రమం లో వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో మినుము విత్తనాలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలంలో మినుము సాగుకు సన్నద్ధంగా ఉన్న రైతులకు 30శాతం సబ్సిడీతో విత్తనాలు రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి వి.రవి కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఒక కేజీ మినుము విత్తనాలు 140 రూపా యలు కాగా 90శాతంతో సబ్సిడీతో రైతులకు 98 రూపాయలకు రైతు సేవ కేంద్రాలలో అందిస్తున్నట్లు తెలిపారు. ఒక కేజీ మినుము విత్తనాల పూర్తి ధర 140 రూపాయలు కాగా 30 శాతం ప్రభుత్వ సబ్సిడీతో రైతులకు కేవలం 98 రూపాయలకే అందించనున్నట్లు తెలిపారు. మినుము విత్తనాలు నాలుగు కేజీల సంచి ధర 392 రూపాయలు కాగా ఎకరానికి రెండు సంచుల చొప్పున ఒక రైతుకు గరిష్టంగా ఐదు ఎకరాల వరకు పొందవచ్చునని తెలియజేశారు. పల్లాకు తెగులును తట్టుకొని అధిక దిగుబడినిచ్చే వీబీఎన్-8 మినుము రకం, పంట కోత దశలో ఉన్నప్పుడు ఒకటి రెండు వర్షాలకు కాయ తడిచినప్పటికీ కూడా గింజలు నేల రాలకుండా, మొలకెత్తకుండా ఉండే లక్షణాలను కలిగి ఉన్న వీబీఎన్-8ను రైతుల కోరిక మేరకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మినుము విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాలలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించవలసినదిగా కోరారు.

# స్కూల్ బస్సులకు ఫిట్నెస్ తప్పనిసరి : డీటీసీ చందర్



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని జిల్లా ఉప రవాణా కమిషనర్ చందర్ తెలిపారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘ సభ్యులతో సమావేశమయ్యారు. పాఠశాల బస్సుల సంబంధిత భద్రత నియమావళి ఖచ్చితంగా పాటించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఫిట్నెస్ లేకుండా పాఠశాల బస్సులను ఎటువంటి పరిస్థితుల్లో అనుమతించరాదని మోటార్ వాహనాల తనిఖీ అధికారులకు కూడా ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించాలని, బస్సు భద్రతను పర్యవేక్షించడంలోనూ పాఠశాల యాజమాన్యాలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ మోటర్ వాహన చట్టం 1989, రూలు 185వ చట్టంలో సవరణ చేసి చెప్పబడిన క్లాజు (జీ) ప్రత్యేకించి విద్యాసంస్థల బస్సులకై పాఠశాల, కళాశాల రెండిటి విషయంలో పొందుపరిచిన అదనపు నిబంధనలను విధిగా పాటించాలని లేనిపక్షంలో వాహనాలపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆదేశించారు. ఈ నియమ నిబంధనావళిని అన్ని పాఠశాలలకు, కళాశాలలకు పంపడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంవీఐ మురళి మోహన్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, వెంకటాద్రి, అజంతా వెంకటేశ్వర రెడ్డి, అభిషేక్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి : కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం పాఠశాల విద్యార్థులకు రుచిగా సుచిగా ఆహారాన్ని అందించాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం అమలుపై మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాల తల్లుల కమిటీ చైర్పర్సన్లు, కుకింగ్ ఏజెన్సీలకు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమంలో 2వేల570 పాఠశాలల్లో 1లక్ష 66వేల 56 మంది విద్యార్థులు ప్రతిరోజు మధ్యాహ్న భోజనం తీసుకుంటు న్నారన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్నారు. మధ్యాహ్నం బడి భోజనం కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల హాజర శాతాన్ని పెంచాలన్నారు. జిల్లాలో స్థానిక పరిస్థితులను బట్టి పాఠశాలల్లో విద్యార్థులకు ఆహార మెనూలో మార్పులు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులు కోరిన విధంగా మధ్యాహ్నం బడి భోజనంలో మార్పులు చేయాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులు ఇష్టంగా తినే ఆహారాన్ని అందించడానికి అధికారులు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన సూచించారు. పాఠశాల తల్లుల కమిటీ చైర్ పర్సన్‌లు పాఠశాలల వాతావరణంలో మార్పులు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, కుకింగ్ ఏజెన్సీలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి : డాక్టర్ ఎం.శివ కల్పన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సీజన్లో ప్రభలే డయేరియా, టైఫాయిడ్, కామెర్లు, అతిసార, దోమకాటు ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ ఎం.శివ కల్పన కోరారు. మంగళవారం మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలు ప్రతిరోజు లార్వా, జ్వరం కేసుల సర్వే నిర్వహించి జ్వరం కేసులను గుర్తించిన వెంటనే వారి వివరాలను ఏఎన్ఎం, ఆరోగ్య సహాయకులకు తెలియజేయాలన్నారు. ఏఎన్ఎంలు వ్యాధిగ్రస్తుల నుండి రక్త పూతలు సేకరించిన వెంటనే వారికి అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రం నందు చికిత్స అందించాలని కోరారు. మండలంలో విధులు నిర్వహించే ప్రతి ఎంఎల్‌హెచ్‌పి డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు విలేజ్ హెల్త్ క్లినిక్ లో తప్పనిసరిగా నమోదు చేయించాలని సూచించారు. ఆశా కార్యకర్తలకు వారికి కేటాయించిన ఆన్‌లైన్ యాప్‌లు అప్డేట్ చేయాలని తెలిపారు. ఈనెల 1 నుంచి ఏడో తేదీ వరకు జరిగే పోషకాహార వారోత్సవాల్లో భాగంగా ప్రతి గర్భవతి, బాలింత, కౌమార బాలికలకు పోషకాహార అవశ్యకత గురించి అవగాహన కల్పించాలని కోరారు. అదేవిధంగా ఈనెల 17వ తేదీ నుంచి నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా అంగనవాడి పాఠశాలలు, కళాశాలలో ఉండే ఆరు నెలల నుంచి 19 సంవత్సరాల వరకు ఉండే బాల,బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని వీటికి సంబంధించి అంగన్వాడీలు వారి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గర్భవతులకు బాలింతలకు అందించవలసిన వైద్యసేవలను వారి ఇంటి వద్దనే అందించాలని, ఐ రిస్క్ గర్భవతులను తగు పరీక్షల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రంలలో వారికి పరీక్షలు నిర్వహించే విధంగా ఆశా కార్యకర్తలు వారి వెంటే ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కాన్పు సమయంలో వారి వెంట వెళ్లి కాన్పు అయిన వెంటనే క్షేమంగా వారిని ఇంటికి చేర్చాలని కోరారు. సిహెచ్ఓసి హెచ్ శివకుమారి, ఆరోగ్య విద్యా బోధకులు కలసపాటి వెంకటసుబ్బయ్య, ఉదయగిరి సబ్ యూనిటీ అధికారి నౌషద్ బాబు, టిబీ ఆర్గనైజింగ్ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, పర్యవేక్షకులు చెన్నమ్మ, అంకమ్మ, మండల స్థాయి ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో కోలాటం కమిటీ సభ్యులకు అనుమతి ఇప్పించండి : మంత్రిని కోరిన కరణం సుభాషిని



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు కరణం సుభాషిణి ఆధ్వర్యంలో కలిశారు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండల కోలాటం టీం. తిరుమలలో జరగబోవు బ్రహ్మోత్సవాలకు స్వామి ఊరేగింపు ముందు కోలాటం ఆడుటకు అనుమతి కొరకు మంత్రిని కోలాటం టీం సభ్యులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కోలాట బృందం మహిళా మణులు తదితరులు ఉన్నారు.

## వికసిత్ ఆంధ్ర 2047 పై ఆర్పీలకు శిక్షణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మెప్మా కార్యాలయంలో వికసిత్ ఆంధ్ర విజన్‌లో అమలు పరచవలసిన కార్యక్రమాలపై ఆర్పీలకు మంగళవారం శిక్షణ వివ్వటం జరిగింది. మెప్మా ప్రొడక్ట్స్ ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) అమ్ముడు పోయే విధంగా కృషి చేయాలనీ, ఇరుగు పొరుగు వ్యాపారం చేయు వారికీ ఆర్థిక భరోసా కల్పించవలెనని, నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి వారికీ ఏవిధమైన నైపుణ్యం అవసరమో అందులో శిక్షణ ఇప్పించవలేనని, పోదుపు మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచాలని, ప్రతి మహిళ జీవనోపాధి వృద్ధి చెందేందుకు అవసరమైన సహకారం ప్రభుత్వం అందిస్తుందని ఐబీ అంకయ్య తెలియజేశారు. ఆర్థిక అక్షరాస్యతపై డిఆర్‌పిలు శిక్షణ ఇచ్చారు. సీఓ మాధవి, ఆర్‌పీ పనివిధానం పై సమిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎల్‌ఎఫ్ ఆర్పీ సునంద, డీఈఓ ప్రశాంతి, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఎస్‌ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్‌లతో సమావేశం

- ఈఓపీఆర్‌డీ అప్పాజీ, ఎంఈఓ జానకిరామ్



**సంగం, మేజర్‌న్యూస్ :** సంగం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు ఈవోపిఆర్‌డి అప్పాజీ, ఎంఈఓ జానకిరామ్ ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ జానకిరామ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లోని మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని లక్ష్యంతో పాఠశాలల లోని మరుగుదొడ్లు సానిటరీ ఫోటో క్యాప్చరింగ్ విధానం తీసుకురావడం జరిగింది. ఈ ఫోటో క్యాప్చరింగ్ వారంలో నాలుగు రోజులు జరుగుతుంది. కావున ఈ ఫోటో క్యాప్చరింగ్ సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్లు రెండు రోజులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ రెండు రోజులు బాధితులు తీసుకోవాల్సి వస్తుందని మండల విద్యాశాఖ అధికారి జానకిరామ్‌కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల విజయవాడలో మునిపెన్నడు జరగని ఉపద్రవం చోటు చేసుకోవడం దురదృష్టకరం ఇంతటి విపత్తు సుమారు 7 దశాబ్దాల కాలంలో ఎప్పుడు కూడా ఇటువంటి ఉపద్రవం విజయవాడను తాకిన సందర్భాలు లేవు కానీ ప్రస్తుతం విజయవాడలో మునిగిపోయిన లోతట్టు ప్రాంతాలు రోడ్లు, ఎంతోమంది ఆశ్రయాన్ని కోల్పోవడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టింది రేట్ అనగా పగలనక నిరంతరం సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు అండగా ఉంటూ వారికి కావలసిన ఆహారం ఇతర సహకారాలు అందిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు కావలి ఎమ్మెల్యే విజయవాడలో ఇబ్బందులు పడుతున్న బాధితులకు సహాయ చర్యలు చేపట్టినందుకు తనవంతుగా నిర్వహిస్తున్నారు. అలాగే అక్కడ విపత్తు ప్రాంతాల్లో ఒక ప్రాంతంలో అక్కడ బాధితులని ఒకటి చేర్చి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ, వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు. కావలి నియోజక వర్గాన్ని ఒక ప్రక్క అభివృద్ధి పథంలో నడుపుతూ ఒక ప్రక్క ఆపదలో ఉన్నవారు విజయవాడ తీర ప్రాంత వాసులకు తన వంతుగా సహాయం అందిస్తున్న తనను ప్రజలు అభినందించడం విశేషం.

# యువకుడు దారుణ హత్య

## ముత్యాలపాలెంలో ఘటన



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో అర్ధరాత్రి ఒక యువకుడ్ని గుర్తుతెలియని దుండగులు కత్తులతో పొడిచి హత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన ముత్యాల పాలెంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. బోగోలు మండలం చిన్నారెడ్డి పాలెం కు చెందిన పాల్ (35) అనే యువకుడు ఫైనాన్స్, ట్రావెల్స్ లో పనిచేస్తున్నారు. ఇతనికి ముగ్గురు భార్యలు ఉన్నారు. గత కొంతకాలంగా ముత్యాల పాలెంలో ఉంటున్న మూడవ భార్య దగ్గర నివాసం ఉంటున్నాడు. అయితే సోమవారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పాలును గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి పరారయ్యారు. పాల్ అక్కడికక్కడే మృతిచెందగా గమనించిన స్థానికులు బాలాజీ నగర్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సీఐ సాంబశివరావు తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఆర్థిక విభేదాల కారణంగానే ఈ హత్య జరిగినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృత దేహాన్ని శవ పరీక్ష నిమిత్తం జిజిహెచ్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సాంబశివరావు తెలిపారు.

# గండువారిపల్లిలో క్షుద్ర పూజల కలకలం



- ఆందోళనలో గ్రామస్తులు
- భయభ్రాంతులకు గురైన విద్యార్థులు
- పోలీస్ స్టేషన్ వద్ద గ్రామస్తుల ఆందోళన

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట గ్రామపంచాయతీ పరిధిలోని గండువారిపల్లి గ్రామంలో షాజహాన్, రజియా బేగం ఇంట్లో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారని గ్రామంలోకలకలం రేగింది దాంతో గండువారిపల్లి గ్రామస్తులు ఇంటి పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు, ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురై ఆందోళన చెందుతున్నారు గత వారం రోజుల నుండి గ్రామంలోని ఓ ఇంటిలో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్నారంటూ గ్రామస్తులు స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. దాంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఘటన స్థలానికి చేరుకుని క్షుద్ర పూజలు నిర్వహించిన ఇంటిని పరిశీలించి విచారణ జరిపి ఆ ఇంటిలో క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న ముగ్గురితోపాటు ఇంటి యజమాని దంపతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమ గ్రామంలో క్షుద్ర పూజలు చేసినటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులకు డిమాండ్ చేశారు. ఇంటి లోపల సుమారు పది అడుగుల గుంతను తవ్వి అక్కడ చిన్న చిన్న బొమ్మలు ఏర్పాటు చేసి కుంకుమ పసుపు నిమ్మకాయలు. ఉంచి క్షుద్ర పూజలు చేసి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు ఇంటి పక్కనే ఉన్న పాఠశాల ఆవరణలో కుంకుమ పసుపు నిమ్మకాయలు ఉండడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురై విద్యార్థులు పాఠశాలకు వెళ్ళమని ఆందోళన చేశారు. ఈ మేరకు సమీపంలోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన నిర్వహించారు. ఈ మేరకు సంఘం సీఐ వేమారెడ్డి ఏఎస్ పేట ఎస్ఐ ఏ. సైదులు గ్రామంలో గ్రామస్తులతో చర్చించారు. ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మవద్దని అవగాహన కల్పించారు. ఇలాంటి పూజలు వలన స్థానికులు భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని క్షుద్ర పూజలు చేసిన వారిపై ఇంటి యజమానులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపడతామన్నారు. అయితే గ్రామస్తులు ససేమిరా అంటూ ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. గ్రామంలో క్షుద్ర పూజలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిని గ్రామానికి రానివ్వకుండా చూడాలని ఆందోళన చేపట్టారు. దాంతో సీఐ ఎస్ఐలు గ్రామస్తులతో చర్చించి అవగాహన కల్పించి ఇంటికి పంపించారు. క్షుద్ర పూజలు నిర్వహించిన వారి నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నిరసన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నినాదాలతో కూడిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. సెప్టెంబరు 1వ తేదీ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చీకటిరోజన్నారు. సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్ పెన్షన్ విధానాలను రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే 117 జీవోను వెంటనే ఉపసంహరించుకోవడంతోపాటు ఐఆర్ ప్రకటించి పీఆర్సీ కమిటీని నియమించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు జబీర్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు మ ండల ఏపీటీఎఫ్ నాయకులు షబ్బీర్, ఓబులేసు, షేక్ఎండీ ఖాజా, గౌస్, జిలానీ, మాధవరాజు, ఖాజాపీర్ మార్కోం దేయులు, ఖాజాఅహ్మద్. నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామం తరలింపు

## జనసేన నాయకులు బొబ్బేపల్లి భరోసా



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలో పైన పురం గ్రామపంచాయతీ దేవర దిబ్బ గిరిజన కాలనీని తరలింపు చేస్తామని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు భరోసా కల్పించారు. ఆ పార్టీ జన సైనికురాలు గుమ్మినేని వాణి భవాని జన్మదిన కార్యక్రమాన్ని మంగళవారం గిరిజనుల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గిరిజన కుటుంబాలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు వందమందికి పైగా అన్నదానం స్వీకరించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జన సైనికురాలు మాట్లాడారు. పేదల మధ్య జన్మదిన జరుపుకోవడం పైగా పేద కుటుంబాలకు ఒకపూట అన్నం సౌకర్యం కల్పించడం చాలా సంతోషంగా ఉందని ఇంతకంటే అదృష్టం ఇంకేముంటుందని ఆమె పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు మరింతగా విస్తృతంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రానికి వీల్ చైర్ వితరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి పట్టణ బిట్-1 ఎంపీటీసీ సభ్యుడు గొల్లపల్లి తిరుపతయ్య తన తల్లి జ్ఞాపకార్థం మంగళవారం వీల్ చైర్ ను డీడీ అనూషకు అందించారు. ఆయన మాట్లాడుతూ.. తన మాతృమూర్తి గొల్లపల్లి నరసమ్మ జ్ఞాపకార్థంగా పేదలకు ఏదో ఒకటి చేయాలనుకుని ప్రభుత్వ వైద్యుల సూచనల మేరకు వీల్ చైర్ వితరణ చేశానన్నారు.

# కరటంపాడులో ఆదర్శవంతంగా పారిశుధ్య కార్యక్రమాలు

## ఫలితమిస్తున్న 'గార్లపాటి' సోదరుల ప్రయోగం



గార్లపాటి బ్రదర్స్ బహూకరించిన ట్రాక్టర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడులో అదే గ్రామానికి చెందిన గార్లపాటి సోదరులు గ్రామ పారిశుధ్య మెరుగుకు ఐదేళ్ళ క్రితం చేపట్టిన ప్రత్యేక ప్రయోగాత్మక కార్యక్రమం ఫలితమిస్తుందని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. కరటంపాడుకు చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఉపమండలాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, ల్యాంకోగ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్‌చైర్మెన్ గార్లపాటి భాస్కరనాయుడు, ల్యాంకో చైన్నైశాఖ పర్యవేక్షకులు గార్లపాటి సుబ్బారావులు సోదరులు కాగా వారు నాడు ఎన్నో అవస్థలుపడి విద్యాభ్యాసం గావించి ప్రయోజకులై స్థితిమంతులుకావడంతో తమ జన్మస్థలానికి సేవచేయాలన్న ప్రగాఢ తలంపు కలిగి కోట్లాది రూపాయలతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్వగ్రామమైన కరటంపాడులో హైస్కూలుకు దాదాపు 2కోట్ల రూపాయలతో వివిద భవనాలు, ప్రోత్సాహకాలు, దుస్తులు, స్కాలర్‌షిప్‌లు సమకూర్చారు. దాంతో పాటు గ్రామంలో వివిద ప్రభుత్వ భవనాలకు ప్రహరీలు నిర్మించారు. లక్షలాది రూపాయల వ్యయంతో శ్మశానాన్ని ఆధునీకరించారు. గ్రామంలో మినరల్‌వాటర్ ప్లాంటు స్వంత నిధులతో ఏర్పాటు చేసి అందరికి ఉచితంగా మినరల్‌వాటర్‌ను సరఫరా చేస్తున్నారు. దాంతో పాటు 12గ్రామాలకు మొబైల్ వైద్యవాహనం స్వంత నిధులతో ఏర్పాటు చేసి వైద్యసేవలందించారు. నియోజకవర్గ స్థాయిలో అప్పడప్పుడూ వికలాంగుల శిబిరాలు ఏర్పాటు చేసి లక్షలాది రూపాయల వ్యయంతో ఉపకరణాలు, కృత్రిమ అవయవాలు పంపిణీ చేస్తుంటారు. వీటన్నింటికి తోడు గ్రామంలో అందరూ ఆరోగ్యంగాఉండాలన్న తలంపుతో మినరల్‌వాటర్ సరఫరా చేయడం, ఉచితంగా వైద్యసేవలందించడం జరుగుతుండగా గ్రామంలో పారిశుధ్యం మెరుగ్గా ఉంచాలని, ప్రజారోగ్యం పరిరక్షించాలని భావించి గార్లపాటి సోదరులుఐదేళ్ళ క్రితం 5లక్షల రూపాయల స్వంత నిధులతో ఒక ట్రాక్టరును పంచాయతీకి సమకూర్చారు. దాంతోపాటు గ్రామస్థులను భాగస్వామ్యులను చేయాలని భావించి అందరినీ సమావేశపరిచి పారిశుధ్య పరిరక్షణలో గ్రామస్థులందరి భాగస్వామ్యం ఉండాలని కోరారు. అందుకుగాను నెలకు ఒక్కో కుటుంబంవారు కేవలం 20రూపాయలు చెల్లించితే ఆ మొత్తంతో పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసుకుందామని గార్లపాటి భాస్కరనాయుడు కోరగా అందరూ సమ్మతించారు. ఆప్రకారం ముగ్గురు పారిశుధ్య కార్మికులను కూడా ఏర్పాటు చేశారు. దాంతో ఈ సరికొత్త ప్రయోగం అధ్భుతమైన ఫలితమిస్తుందని గ్రామస్థులు భావించసాగారు. అప్పట్లో ఈపరిస్థితిని పరిశీలించి అప్పటి తహశిల్దారు బికె వెంకటేశులు, హౌసింగ్ ఏయి శాంతకుమార్, తదితరులు పరిశీలించి గార్లపాటి సోదరులను అభినందించారు. అనేక సేవాకార్యక్రమాలను స్వంత నిధులతో నిర్వహించే గార్లపాటి సోదరులు సంతృప్తి చెందారు. ఈప్రయోగంతో గ్రామంలో పారిశుధ్యం మెరుగ్గా ఉంటుందని పలువురు అభిప్రాయపడుతూ తాము చేసిన కార్యక్రమానికి సార్ధకత చేకూరిందని వేణుగోపాల్‌నాయుడు, భాస్కరనాయుడు, సుబ్బారావులు భావిస్తున్నారు. అయితే ఇటీవల కొంతకాలంగా గ్రామస్థుల భాగస్వామ్యం తప్పుతుందని, దాంతో ఆ వ్యయాన్ని కూడా గార్లపాటి సోదరులు భరిస్తున్నారని తెలిసింది. ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్య మెరుగుకు మన ఊరు, మనపరిశుభ్రత తదితర కార్యక్రమాలు అమలుచేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ప్రభుత్వ సహకారంతోపాటు అటు గార్లపాటి సోదరుల చేయూతకు గ్రామస్థుల సహకారం అత్యంత ఆవశ్యకమని వారు భావిస్తున్నారు. కోట్లాది రూపాయల స్వంత నిధులతో అనేక సామాజికసేవా కార్యక్రమాలు చేపట్టే గార్లపాటి సోదరులకు ఈ మొత్తం భారమేమీ కాదు. కానీ గ్రామస్థుల భాగస్వామ్యం ఉండాలన్నదే గార్లపాటి సోదరుల సంకల్పం. మంచి ఫలితాలిస్తున్న ఈ ప్రయోగానికి గ్రామస్థుల సహకారం ఇప్పటికైనా లభిస్తుందేమో చూడాల్సి ఉంది.



పారిశుధ్యమెరుగుకు సమావేశం నిర్వహించిన గార్లపాటి సోదరులు, ఫైల్‌ఫోటో

# పోషకాహారం పట్ల మహిళల్లో చైతన్యం పెరగాలి

## ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సమాజంలో అందరికీ పౌష్టికాహార ఆవశ్యకత, ప్రయోజనాలు గురించి తగిన అవగాహన అవసరమని, చైతన్యం పొందాలని, అందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు తమవంతుగా కృషిచేయాలని ఆత్మకూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. పౌష్టికాహార వారోత్స వాల్లో బాగంగా మంగళవారం ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పర్యవేక్షణలో సూపర్‌వైజర్ నాగేశ్వరమ్మమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. గర్భిణీలు, బాలింతలు, మహిళలకు అవగాహన కల్పించే లక్ష్యంగా ఈనెల 1వతేదీ నుండి 30వతేదీ వరకు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు, బాలింతలకు తప్పకుండా పౌష్టికాహారం అత్యంతావశ్యకమన్నారు. అందుకుగాను పోషక విలువల ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాల్సి ఉంటుందని, అలా చేయకుంటే రక్తహీనతకు గురవుతారని ఆమె తెలిపారు. ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా చేస్తుండగా వాటితోపాటు తమకు అందుబాటులో లభించే పౌష్టికాహారం కూడా తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న పోషకవిలువల ఆహారాన్ని తయారుచేసుకునే విధానం గురించి తరచూ అంగన్‌వాడీ కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు, మహిళలకు వివరిస్తుండాలని, మాసోత్సవాల్లో తగిన అవగాహన కల్పించాలని, పౌష్టికాహారం తీసుకుంటే గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉంటారని, పుట్టిన బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకోగలరని నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల స్ఫూర్తితో



మహిళలు, గర్భిణీలు, బాలింతల చైతన్యవంతులై ఆరోగ్యవంతంగా ఉండేలా, బిడ్డలకు ఆరోగ్యకరమైన తమ పాలను ఇచ్చేలా ఉండాలన్నదే ఈకార్యక్రమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. పోషకాహారం గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు జిల్లా ఐసిడిఎస్ పి.డి హేనాసుజన ఆదేశాలతో సిడిపివో సునీలత పర్యవేక్షణలో గ్రామగ్రామాన, వాడవాడలా సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 1నుండి 5వ తేదీవరకు ఇసిసిఇ లెర్నింగ్, ఖేలో ఔర్‌పడావో, స్వదేశీ బమ్మలను ప్రోత్సహించే ఆధారిత అభ్యాసం కోసం పిల్లలకు, తల్లుల కోసం ప్రదర్శన, స్వదేశీబమ్మల ప్రదర్శన, అంగన్‌వాడీకార్యకర్తలతో స్వదేశీ బమ్మలతో వర్క్‌షాప్, ప్రీస్కూల్ సంసిద్ధత, లక్ష్య వయసుపిల్లలకు క్రీడాదినోత్సవ కార్యక్రమం తదితరాలను నిర్వహిస్తున్నామని నాగేశ్వరమ్మ వివరించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు తయారుచేసిన అనేక రకాల పౌష్టికాహార పధార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, తిరుపతమ్మ, అంగన్‌వాడీ సహాయకులు బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిశోరబాలికలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఎస్ఐను సన్మానించిన 'గార్లపాటి'



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల నూతనంగా ఎస్ఐగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన షేక్ జిలానీని కరటంపాడు మాజీ సర్పంచ్, ఆత్మకూరు మాజీ ఉపమండలాధ్యక్షుడు, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ఐను శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించిన వేణుగోపాల్‌నాయుడు ఆయనకు అభినందనలు తెలిపారు. శాంతి భధ్రతలు, నేరాల అదుపు తదితర అన్ని విధుల నిర్వహణలో తనవంతుగా సహకారమందిస్తానని వేణుగోపాల్‌నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రిటైర్డ్ విఆర్వో శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి మండలంలోని 17 పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు జమైనట్లు ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ తెలిపారు. అప్పసముద్రం 2.6, లక్ష లు ఆర్లపడియ 2.7లక్షలు బండగానిపల్లి 3.4, దాసరిపల్లి 3, జి.అయ్య వారిపల్లి 1.65, గండిపాలెం 2.1, జి.చెర్లోపల్లి 1.3, జి.చెరువుపల్లి 1.8, గన్నేపల్లి 1.7, కొండాయపాలెం 4.3, కృష్ణంపల్లి 1.6, నేలటూరు 1.2, పుల్లాయపల్లి 2.2, శకునాలపల్లి 2.3, తిరుమలాపురం 3.8 ఉదయగిరి 13.4 వెంగల్ రావు నగర్ 2.5 లక్షలు జమ అయ్యాయన్నారు.

# ఆధార్‌కార్డులులేని గిరిజనులకు వెంటనే కల్పిస్తాం : ఎంపీడీఓ పి.ఐజాక్‌ప్రవీణ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆధార్‌కార్డులు లేని గిరిజనులకు వెంటనే కార్డులు పొందేలా అవకాశం కల్పిస్తామని, అందుకుగాను జనన ధృవీకరణ పత్రాలను అందజేస్తామని ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ఆయన ఈవిషయమై మంగళవారం మండలంలోని అప్పారావుపాళెంలోని ఎస్టీ కాలనీలో పర్యటించి అక్కడి గిరిజనులతో మాట్లాడారు. ఇప్పటివరకు ఎవరెవరికి ఆధార్‌కార్డులు లేవనే విషయమై అడిగి తెలుసుకున్నారు. జననసర్టిఫికేట్లు లేనందున ఆధార్‌కార్డులు పొందలేకున్నామని వారు ఎంపిడివోకు తెలిపారు. ఐటిడిఏ అధికారులు పంపిన జాబితాల ఆధారంగా జననధృవీకరణ పత్రాలు లేనివారందరికీ వెంటనే ఇచ్చి ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని ఆయన స్థానిక పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సంక్షేమ సహాయకులను ఆదేశించారు. ఆధార్‌కార్డులు అందరికీ అవసరమని, ఆధార్‌కార్డుల ఆవశ్యకత, ప్రయోజనాలను గురించి ఐజాక్ ప్రవీణ్ గిరిజనులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్‌ను పక్కాగా అమలుచేయాలి

### ఎస్టీల ఆర్థిక పరిపుష్టికి ప్రాధాన్యత : కలెక్టర్ ఒ.ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 2024-2025 ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేసేందుకు ఆయా శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్ అమలుకు శాఖలవారీగా పొందుపరచాల్సిన నివేదికపై కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్టీల పరిపుష్టి కోసం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆయా శాఖల్లో కేటాయింపులు చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఎస్టీలకు ప్రయోజనాలు సమకూర్చడం, ఎస్టీల హెబిటేషన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారిస్తూ ఎస్టిల ఆర్థిక బలోపేతానికి చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, ఇళ్ల నిర్మాణాలు, తాగునీరు, విద్య, ఉపాధి కల్పన మొదల్కైన అంశాలపై దృష్టిపెట్టాలన్నారు. ప్రధానంగా డ్వామా, డిఆర్‌డిఎ, ఆర్‌డబ్ల్యుఎస్, పిఆర్, ఆర్ అండ్ బి, పశు సంవర్ధక, వ్యవసాయ, ఉద్యానవనశాఖ, ఐసిడిఎస్‌శాఖల ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల్లో ఎస్టీలకు అధికంగా ప్రయోజనం కల్పించేలా సబ్ ప్లాన్‌ను రూపొందించాలని సూచించారు. ఆయాశాఖల్లో కేటాయింపులతో పాటు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటు ద్వారా మంజూరు చేసిన కేటాయింపులతో ఎస్టీల ఆర్థిక స్వావలంబనకు కృషి చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మూడు రోజుల్లో ట్రైబల్ వెల్ఫేర్ సబ్ ప్లాన్‌కు సంబంధించిన కేటాయింపుల నివేదికను తయారుచేసి ఐటీడీఏ అధికారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పివో పరిమళ, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, డిఆర్‌డిఎ, డ్వామా, ఐసిడిఎస్, హౌసింగ్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్లు సాంబశివారెడ్డి, శ్రీనివాసులు, దయాకర్, రవీంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఉద్యానవనశాఖాధికారి సుబ్బారెడ్డి, డిఎంఅండ్ హెచ్‌వో పెంచలయ్య, ఆర్‌అండ్‌బి, విద్యుత్‌శాఖల ఎస్‌ఈలు గంగాధర్, విజయన్, సిపివో రాజు, డీఈవో రామారావు, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.




తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, రాపూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811


# పూర్వస్థితికి వచ్చేంతవరకు వరద సహాయక చర్యలు



### కమిషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** వరద ముంపుతో జల దిగ్బంధానికి గురైన విజయవాడ ప్రాంతం పూర్వ స్థితికి వచ్చేంతవరకు నెల్లూరు నగర పాలక సంస్థ నుంచి సహాయక చర్యలను కొనసాగిస్తామని కమిషనర్ సూర్యతేజ తెలియ జేశారు. వరద బాధితుల సహాయార్థం నగరం లోని షాదీమంజిల్, ఏసి నగర్, కొండాయ పాలెం, ఇస్కాన్ టెంపుల్ హనుమాన్ జంక్షన్ కేటరింగ్ కేంద్రాల్లో సిద్ధం చేస్తున్న ఆహార పదా ర్థాల నాణ్యత, పరిమాణాలను కమిషనర్ మంగళవారం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణల ఆదేశాల మేరకు వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతిరోజూ అల్పా హారం 50వేల ప్యాకెట్లు, మధ్యాహ్న భోజనం లక్ష ప్యాకెట్లు, రాత్రి భోజనం లక్ష ప్యాకెట్లను సంసిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆహార పదార్థాల తయారీ, ప్యాకింగ్, రవాణా తదితర పనులకోసం ప్రత్యేక సిబ్బందిని నియమించు కుని నిరంతరం పనులు జరిగేలా పర్యవేక్షిస్తు న్నామని తెలిపారు. విజయవాడలో వరద ప్రభావం పూర్తిగా తొలగిపోయి, నగరం పూర్వస్థితికి వచ్చేంతవరకు సేవలు అందించేందుకు నెల్లూరు నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది కృషి చేయనున్నారని కమిషనర్ వెల్లడించారు.

### తహసిల్దార్ ఆఫీసులో..

# రికార్డ్ అసిస్టెంట్ చేతివాటం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి గతంలో ఈ రికార్డు అసిస్టెంట్ పైన కావలి మండల, తను పనిచేసిన రెవెన్యూ కార్యాలయంలోనే కొంతమంది అధికా రులతో కలిసి రికార్డులను తారుమారు చేసినట్లు గతంలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ ఉన్నత అధికారులు వాటన్నింటినీ చూసిచూడనట్లు వ్యవహరించడం.. ఆ అవినీతి రికార్డు అసిస్టెంట్ తన ఎస్సార్ లోనే డేట్ అఫ్ బర్త్‌ను మార్చి వేసినట్లు సమాచారం. దీనిపై ప్రస్తుత తహసిల్దార్ శ్రావణ్ కుమార్‌ని 'సూర్య' దినపత్రిక వివరణ అడుగగా నిజమేనని తెలిపారు. కలెక్టర్‌కి నివేదిక పంపినట్లు తెలిపారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో మండల రెవెన్యూ కార్యాలయంలో ఎన్నో అవినీతి, ఆరోపణలు ఉన్నట్లు సమాచారం దీనిపై సమగ్ర విచారణ విజిలెన్స్ అధికారులతో విచారణ జరపాలని ప్రజలు ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

# రైతుల అభ్యున్నతికి కృషి : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వంతోపాటు తన వ్యక్తిగతంగా కూడా రైతుల అభ్యున్నతికి కృషి చేస్తున్నానని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మండలంలోని వరిని పంచాయతీ పరిధిలో ఉన్న కడిదేవి కాలువ పూటకితీత పనులను మంగళ వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విపిఆర్ ఫౌండేషన్ ద్వారా రైతుల కోరిక మేరకు ఈ కాలువ పూడిక తీత పనులు చేయబడుతున్నామని తెలిపారు. రానున్న రబి సాగులు దృష్టిలో ఉంచుకొని రైతు లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలలో భాగంగా తమ ఫౌండేషన్ ద్వారా తొలుత రెండున్నర కిలోమీటర్ల కాలువలో పూడిక తీత పనులను చేపడుతున్నామని అనంత రం మరో మూడున్నర కిలోమీటర్ల కాలువను కూడిక తీయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క రైతు కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సభ్యులందరికీ కృషి చేస్తుందని తెలిపారు. క్లీన్ కోవూరులో భాగంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.

### చికెన్ వ్యర్థాలను వేస్తే కఠిన చర్యలు

కోవూరు నియోజకవర్గంలో నవంబర్ నెల తరువాత ఎవరైనా ఆక్వా సాగు చేసే రైతులు చికెన్ వ్యర్థాలను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హెచ్చరించారు. ఇదివరకే దీనిపై ఆక్వారాలతో మాట్లాడామని అయితే నవంబరు మాసం వరకు సమయం అడిగినందువల్ల వారికి కొంత సమయం ఇవ్వడం జరిగిందన్నారు. నవంబర్ తర్వాత చికెన్ వ్యర్థాలుగాని వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీధర్ రెడ్డి, వంశీకృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ,చెమకుల శ్రీనివాసులు, నాగేశ్వరరావు, హరి రెడ్డి, బాలు, రఫీ, బిజెపి నాయకులు నాగేంద్ర జనసేన నాయకులు పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు అనుమతులు సులభతరం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాలకు అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం సులభతరం చేసిందని నెల్లూరు రూరల్ సీఐ వేణు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ నుండి నిరభ్యంతర (ఎంఓసీ) పత్రాన్ని తీసుకోవలసి ఉందని దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ప్రజలు వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని రూపొందించిందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ఈ సింగిల్ విండో విధానంలో '7995095800' అనే వాట్సాప్ నెంబర్ ద్వారా సంబంధిత పత్రాలను సంబంధిత వెబ్సైట్ ద్వారా తమ వివరాలను పూర్తి చేసి మీసేవ కేంద్రంలో చలానా రుసుము చెల్లించి అనుమతులను పొందాలని అనుమతి పొందిన క్యూఆర్ కోడ్‌ను లామినేషన్ చేసుకొని ఉత్సవాలు నిర్వహించే ప్రదేశంలో ఉంచుకొని సంబంధిత అధికారులు వచ్చినప్పుడు చూపించలని నిర్వహకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రూరల్ డీఎస్పీ ఆదేశాలతో పటిష్టమైన చర్యలు చేపడతామన్నారు.